మంగళవారం 30-4-2024

# ముందడుగు

దినపత్రిక


సంపుటి: 1, సంచిక: 320, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




# రాష్ట్రంపై నిప్పులు కురిపిస్తున్న భానుడు

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రంపై సూర్య భగవానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. రికార్డు స్థాయి టెంపరేచర్లతో జనం తల్లడిల్లుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత ఇంకా ఎలా ఉంటుందో అని ప్రజలు భయపడుతున్నారు. మండే ఎండలకు ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రానికి ఇంకో మూడు రోజులు వడగాల్పులపై హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పారు వాతావరణ శాఖ అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఏప్రిల్ 29వ తేదీ మంగళవారం అదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఏప్రిల్ 28వ తేదీ ఆదివారం నల్గొండ జిల్లాలోని మాడ్గులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. అటు నిడమనూరులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది. నిర్మల్, జగిత్యాల, నల్గొండ, ఖమ్మం, గద్వాల, ఆదిలాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లోనూ ఉష్ణోగ్రత 43 డిగ్రీలను దాటింది. ఈ నెల 27న ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలు దాటుతున్నాయని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.




# 17 లోక్ సభ స్థానాలకు 625 మంది పోటీ

## 893 నామినేషన్లకు 268 రిజెక్ట్

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29తో గడువు ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 893 నామినేషన్లు దాఖలు కాగా.. ఇందులో 268 రిజెక్ట్ అయినాయి.

పార్టీల బుజ్జగింపులతో కొందరు నామినేషన్లను వెనక్కి తీసుకోవడంతో మొత్తం 17 స్థానాలకు 625 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఆదిలాబాద్ లోక్ సభకు 12 మంది బరిలో ఉన్నారు. మెదక్ లో అత్యధికంగా 53 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. సోమవారం సాయంత్రం తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ స్థానాలకు మే 13న ఎన్నికలకు జరగనున్నాయి. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలు కాంగ్రెస్ ,బీజేపీ, బీఆర్ఎస్ పోటీచేస్తున్నాయి. 14 సీట్లు టార్గెట్ గా అధికార కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేస్తోంది.

# తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సమన్లు

## గాంధీభవన్ చేరుకున్న ఢిల్లీ పోలీసులు

**ముందడుగు హైదరాబాద్:**



కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు ఈ సమన్లు అందించారు. మే 1న విచారణకు ఢిల్లీకి రావాలని కోరారు. రేవంత్ రెడ్డి ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌స్‌ను సైతం విచారణకు తీసుకురావాలన్నారు. **మిగతా 2లో**

## మరిచిపోలేని ప్రకృతి అందాలు..

వివరాలు 4లో

## చల్లటి ఊటీలో సైతం మండే ఎండలు

వివరాలు 2లో



# కేజ్రీవాల్‌ను కలిసేందుకు భార్యకు అనుమతివ్వలే

- సునీత అభ్యర్థనను తిరస్కరించిన అధికారులు
- ఉద్దేశ్యపూర్వకంగానే అనుమతి ఇవ్వలేదు

వివరాలు 2లో

ముందడుగు
మంగళవారం, 30-4-2024, హైదరాబాద్

## కేజ్రీవాల్‌ను కలిసేందుకు భార్యకు అనుమతివ్వలే

**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. సోమవారం ఆయనను కలిసి మాట్లాడేందుకు సీఎం సతీమణి సునీత అనుమతి కొరగా అధికారులు అంగీకరించలేదని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆప్ నేత ఆతిశీకి అనుమతినిచ్చిన నేపథ్యంలో సునీత అభ్యర్థనను తిరస్కరించామని జైలు అధికారులు చెప్పారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ మంత్రి ఆతిశీ సోమవారం సీఎంతో మాట్లాడనున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం తిహార్ జైలుకు వెళ్లి కేజ్రీవాల్‌ను కలవనున్నారు. దీంతో మంగళవారం తర్వాతే సునీతను అనుమతించనున్నట్లు జైలు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం వారంలో రెండుసార్లు మాత్రమే ములాఖత్‌కు అనుమతి ఉంది. దీంతో భర్తను చూసేందుకు సునీతకు వచ్చేవారమే అనుమతి లభించనుంది.

## ట్రయల్ కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేయలేదా?

### కేజ్రీవాల్ న్యాయవాదిని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**ముందడుగు ఢిల్లీ:**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారించింది. సబార్డినేట్ కోర్టులో బెయిల్ పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కేజ్రీవాల్ తరపున విచారణకు హాజరైన న్యాయవాదిని ప్రశ్నించింది.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. 'మీరు ట్రయల్ కోర్టు ఎదుట బెయిల్ కోసం దరఖాస్తు



దాఖలు చేయలేదా? అని కేజ్రీవాల్ తరపున కోర్టుకు హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని ధర్మాసనం ప్రశ్నించింది. దానికి ఆయన లేదని బదులిచ్చారు. ఎందుకు బెయిల్ దరఖాస్తు చేయలేదని ధర్మాసనం ప్రశ్నించగా.. కేజ్రీవాల్ అరెస్ట్ చట్ట విరుద్ధమని సింఘ్వీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. ఇదిలా ఉండగా.. మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఢిల్లీ సీఎంను ఈడీ అరెస్టు చేసింది. అరెస్టును సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఉపశమనం కల్పించేందుకు నిరాకరించింది. ప్రస్తుతం కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును హైకోర్టు ఏప్రిల్ 9న సమర్థించింది. ఇందులో చట్టవిరుద్ధం ఏమీ లేదని, పదేపదే సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాలేదని పేర్కొంది.

## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సమన్లు

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు చేరుకున్న ఢిల్లీ పోలీసులు సమన్లు అందజేశారు. హోం మంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది. అదే సమయంలో ఈ వ్యవహారంలో పలు రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి.

## చల్లటి ఊటీలో సైతం మండే ఎండలు

### 73 ఏళ్లలో తొలిసారి రికార్డు స్థాయి ఉష్ణోగ్రత

**ముందడుగు ఊటీ**

దేశవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మైదాన ప్రాంతాలతో పాటు కొండ ప్రాంతాల్లోనూ రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే అత్యంత చల్లటి ప్రదేశాలుగా, హిల్ స్టేషన్లుగా ఇంతకాలం మనం చెప్పుకుంటున్న ప్రాంతాలు సైతం ఈసారి మండిపోతున్నాయి. ప్రతీ ఏటా వేసవిలో దేశంలో వేడిని తట్టుకోలేక హిల్ స్టేషన్లను ఆశ్రయించే జనం ఇప్పుడు ఉష్ణోగ్రతలు కూడా తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. దేశంలోని చల్లటి ప్రాంతాల్లో ఒకటైన తమిళనాడులోని ఉదకమండలం (ఊటీ) కూడా వేడెక్కింది. అది ఏ స్థాయిలో అంటే గత 73 ఏళ్లలో తొలిసారి ఊటీలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదైంది. తాజాగా ఈ మేరకు ఊటీలో 29 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైనట్లు తమిళనాడు వాతావరణ విభాగం ప్రకటించింది. సాధారణ



రోజుల్లో ఊటీలో ఉష్ణోగ్రత కేవలం 5.4 డిగ్రీలు మాత్రమే. అంటే ఊటీలో వాతావరణం ఏ స్థాయిలో మారిపోయిందో తెలుస్తోంది. 1951 ఏప్రిల్‌లో చివరి సారిగా ఊటీలో 29 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తిరిగి 73 ఏళ్ల తర్వాత అదే 29 డిగ్రీల ఉష్ణోగ్రత ఇప్పుడు నమోదైంది.

## హేమంత్ సోరెన్ బెయిల్ పిటిషన్‌పై విచారణ

**ముందడుగు ఢిల్లీ:**

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బెయిల్‌పై జార్ఖండ్ హైకోర్టు తీర్పులో జాప్యం, మనీలాండరింగ్ కేసులో ఆయనను అరెస్టు చేయడాన్ని సుప్రీంకోర్టులో పిటిషన్‌లో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ధర్మాసనం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ మే 6లోగా సమాధానం ఇవ్వాలని కోరింది. ఈ కేసులో సోరెన్ అరెస్టు



ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జార్ఖండ్ హైకోర్టు తీర్పును ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. సోరెన్ తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అరుణాభ్ చౌదరి వాదనలు వినిపించారు. కేసు విచారణను మళ్లీ మే రెండోవారంలో జరిగే అవకాశం ఉన్నది.

## బస్సులు ఆగడం లేదని రోడ్డుపై రాళ్లు

### నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళల ఆందోళన

**ముందడుగు నాగర్ కర్నూల్:**

ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఆర్టీసీ బస్సులు ఆగడం లేదు. ఇక చేసేదేమి లేక బస్సుల కోసం మహిళలు రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి నిరసన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం మాడాపూర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకుండా వెళ్లడంతో మహిళలు ఆదివారం ఆందోళన చేపట్టారు. కల్వకుర్తి, అచ్చంపేట డిపోల నుంచి తెల్కపల్లి మీదుగా లింగాలకు నడిచే బస్సులు బీఆర్ఎస్ హయాంలో స్టేజీల వద్ద నిలిపేవారని మాడాపూర్, కోమటికుంట గ్రామాలకు చెందిన మహిళలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడంతో డ్రైవర్లు బస్సులను స్టేజీల వద్ద ఆపడం లేదని ఆరోపించారు. చేసేదేమీలేక రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి నిరసన చేపట్టాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు.



ముందడుగు
మంగళవారం, 30-4-2024, హైదరాబాద్

# గురువుకు కారు గిఫ్ట్ ఇచ్చిన పూర్వ విద్యార్థులు

## రూ.12 లక్షల విలువైన కారును అందజేశారు

**ముందడుగు పల్నాడు:**



చదువు నేర్పిన గురువును మరిచిపోకుండా తన భక్తిని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. తమను ఉన్నత స్థానాలకు చేరేలా విద్యను అందించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు అనేక రకాలుగా కృతజ్ఞతలు తెలుపుతుంటారు. అయితే పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో, చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బండి జేమ్స్ అనే ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.12 లక్షల విలువైన కారును బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహారావు, అధ్యాపకులు ఉన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు జ్యూస్ పంపిణి

**ముందడుగు హైదరాబాద్:**

మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న పాదచారులు, వాహనదారులకు స్కై పౌండేషన్ ఆధ్వర్యంలో చల్లటి జ్యూస్ ను అందించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా సామజిక సేవలను నిర్వహిస్తున్న స్కై ఫౌండేషన్ కు ఆర్టీసీ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం, హరీష్ కుమార్ పాల్గొన్నారు.



# అంగరంగవైభవంగా విజెఎంటి వార్షికోత్సవ వేడుకలు

## మంత్రముగ్దులను చేసే జానపద నృత్య ప్రదర్శనలు



**ముందడుగు హైదరాబాద్**


విద్యార్థుల అల్లరితో, ఆకట్టుకున్న ప్రదర్శనలతో విద్యాజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తన వార్షిక ఫెస్ట్ అంగరంగ వైభవంగా 2024 నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను, క్రీడల్లో విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.సాయిబాబా రెడ్డి అభినందించారు. ప్రముఖ నటుడు మరియు దర్శకుడు సుధీర్ బాబు, సుడిగాలి సుధీర్, "రాజు యాదవ్" మూవీ టీమ్ గెటప్ శ్రీను, నటి అంకితా ఖరత్ ఈ ఫెస్ట్ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు.

విజెఎంటిలోని విద్యార్థులు ప్రదర్శనలు, మంత్రముగ్ధులను చేసే జానపద నృత్యాల ద్వారా "ఇండియా టూర్" కార్యక్రమం కొనసాగింది. విద్యార్థులు ఉత్సాహంతో రాబోయే చిత్రం "హరోమ్ హర" వెనుక బృందం వేదికపైకి వచ్చింది. చలనచిత్రం యొక్క తారాగణం మరియు సిబ్బంది యొక్క ఉనికి మెస్మెరియా24కి ఒక ప్రత్యేక కోణాన్ని తీసుకువచ్చింది. సినిమా ప్రపంచం గురించి ప్రత్యేకమైన సంగ్రహావలోకనం అందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఈ.సాయిబాబా రెడ్డి, డీన్ డా.ఎ.పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటాచలం, విభాగాధిపతులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లైట్ బీర్లు దొరకటం లేదంటూ ఫిర్యాదు

- పాదయాత్రగా వెళ్లి ఎక్సైజ్ అధికారికి వినతి
- తాగుబోతుల సంక్షేమ సంఘం ఆవేదన



**ముందడుగు మంచిర్యాల:**

మందుబాబుల దాహార్తి తీర్చే ఆ బీర్లు దొరకడం లేదని.. ఆ జిల్లాలోని వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లలో కింగ్ ఫిషర్ బీర్లు దొరకడం లేదని కుర్రంగి తరుణ్ అనే యువకుడు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆ బీర్లు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తాగుబోతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడైన తరుణ్ ఆవేదన వ్యక్తం చేశాడు. బీరు బాధితుల బాధలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందించారు. జిల్లాలోని వైన్స్, బార్లలో కింగ్ ఫిషర్ లైట్ బీర్లు దొరకడం లేదని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎండతీవ్రతలు ఎక్కువగా అవుతున్న క్రమంలో యువకులు, పెద్దలు బీరుతో దాహం తీర్చుకునేందుకు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పుకొచ్చాడు.

## దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ లో

# మా ఊరి పొలిమేర2

**ముందడుగు**

శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా డా.అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందిన మా ఊరి పొలిమేర2 చిత్రం గత ఏడాది నవంబర్ 3న విడుదలై సక్సెస్ టాక్ తెచ్చుకుంది. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి, అక్షత, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఘన విజయం అందుకోవడంతోపాటు మంచి కలెక్షన్లు కూడా రాబట్టుకుంది. తాజాగా ఈ చిత్రానికి మరో అరుదైన ఘనత దక్కింది. ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టేజియస్ గా భావించే 'దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్' లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. దీనికి సం




బంధించిన పోస్ట్ ను దర్శకుడు అనిల్ విశ్వనాథ్ సోషల్ మీడియాలో షేర్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అరుదైన ఘనత సాధించడం చాలా సంతోషంగా ఉందని నిర్మాత గౌరీ కృష్ణ చెప్పారు.

ముందడుగు
మంగళవారం,
30-4-2024,
హైదరాబాద్



## RC 16కి ఓ రేంజ్‌లో రెహమాన్ మ్యూజిక్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబుతో చేస్తున్న సినిమాపై మంచి అంచానాలు ఉన్నాయి. రూరల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం గురించి ఓ సాలిడ్ అప్‌డేట్ తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి మూడు అద్భుతమైన ట్యూన్‌లను రెహమాన్ కంపోజ్ చేసినట్లు సమాచారం. ఇక రామ్ చరణ్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ ఆల్బమ్ అవుతుందని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఇక RC 16లో కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ నిర్మించిన ఈ పాన్-ఇండియన్ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ సమర్పిస్తుంది.



## పుష్ప 2 అంతా స్నేహమయమే

సినిమాలో వాణిజ్య హంగులు ఎన్ని ఉన్నా, కథలో ఎమోషన్స్ లేకపోతే జనం చూడరు. అంటే సినిమా విజయానికి కావాల్సిన ప్రధాన బలం ఎమోషన్స్ అనమాట. కథలోని ఎమోషన్ కట్టిపడేస్తే ఇక ఆ సినిమా విజయాన్ని ఎవరూ ఆపలేరు. ఉదాహరణకు 'పుష్ప'నే తీసుకుందాం. ఇందులో కావల్సినన్ని వాణిజ్యహంగులున్నాయి. కానీ జనం కనెక్టయింది ఎమోషన్స్‌కే. పుష్పరాజ్‌కీ, పుష్పరాజ్ తల్లికీ మధ్య ఉండే ఎమోషన్స్, 'పుష్ప' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్, శ్రీవల్లికీ, పుష్పరాజ్‌కీ మధ్య నడిచే భావోద్వేగాలు.. ఇవి లేకుండా 'పుష్ప'ను చూడగలమా? అసలు 'పుష్ప' అంత హిట్ కావడానికి కారణం ఆ ఉద్వేగాలే. దర్శకుడు సుకుమార్‌కు ఈ విషయం బాగా తెలుసు. అందుకే 'పుష్ప 2'లో కూడా అద్భుతమైన భావోద్వేగాలు ఉండేలా కథ రాసుకున్నారు. 'పుష్ప'లో తల్లీకొడుకుల సెంటిమెంట్, పుష్ప, శ్రీవల్లీల లవ్‌ట్రాక్ హైలైట్ అయితే.. 'పుష్ప 2'లో ఫ్రెండ్‌షిప్ హైలైట్ కానుందట. పుష్పరాజ్, కేశవల స్నేహబంధంపై అద్భుతమైన ఎపిసోడ్స్ కుదిరాయని, వీరిద్దరి మధ్య సాలిడ్ ఎమోషన్స్ ఉంటాయని తెలుస్తున్నది. అల్లు అర్జున్ పెర్‌ఫార్మెన్స్ కూడా నెక్స్ట్ లెవల్లో ఉంటుందని సమాచారం. మరి ఈ ఏడాది ఆగస్ట్ 15న రానున్న 'పుష్ప 2' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి. మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే.



# మరిచిపోలేని ప్రకృతి అందాలు..


## ఆకట్టుకునే అద్భుతమైన హిల్ స్టేషన్లు.. ఇండియాలో తప్పకుండా చూడాల్సిన ప్రదేశాలు

**ముందడుగు ప్రత్యేకం:**

వేసవి సెలవుల్లో చాలామంది ప్రత్యేక పర్యాటక ప్రదేశాలకు వెళ్తుంటారు. కొందరు ఆధ్యాత్మిక ప్రాంతాల సందర్శనకు వెళ్తే, మరికొందరు ప్రకృతి అందాలను చూసేందుకు ఆసక్తి చూపుతారు. భారతదేశంలోని 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలలో, అనేక అద్భుతమైన హిల్ స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో జీవితకాలంలో ఒక్కసారి అయినా తప్పకుండా సందర్శించాల్సిన కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

### హళేబీడు, కర్ణాటక..

ర్ణాటక రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో ఉన్న హళేబీడు ఒక చిన్న పట్టణం. ఒకప్పుడు హోయసల సామ్రాజ్యం రాజధానిగా విరాజిల్లిన ఈ పట్టణం, అద్భుతమైన దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది.



ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులు ఈ చారిత్రక ప్రదేశాన్ని సందర్శిస్తారు. వేసవి సమయంలో కూడా వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. హళేబీడుకు చేరుకోవడానికి బెంగళూరు, మైసూరు వంటి ప్రధాన నగరాల నుంచి బస్సులు, రైలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

### తవాంగ్, అరుణాచల్ ప్రదేశ్..

అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న తవాంగ్, టిబెట్‌లోని లాసా తర్వాత ప్రపంచంలోనే అతి పెద్ద బౌద్ధ మఠానికి నిలయం. ఆరవ దలైలామా జన్మస్థలంగా ప్రసిద్ధి చెందిన ఈ పట్టణం టిబెటన్ బౌద్ధులకు ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం.

### ఖజ్జియర్, హిమాచల్ ప్రదేశ్..

దేవదారు చెట్ల అందాలతో ఆకట్టుకునే ఖజ్జియర్, ఒక అందమైన పర్యాటక ప్రదేశంగా నిలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని చంబా లోయలో దాగి ఉన్న ఈ హిమాలయ పట్టణంలో చూసేందుకు ఎన్నో ప్రకృతి సౌందర్యాలు ఉన్నాయి. ఖజ్జియార్ మైదానం పచ్చని గడ్డితో చూసేందుకు ఎంతో అందంగా కనిపిస్తుంది ఇక్కడ గుర్రపు స్వారీ, పారాగ్లైడింగ్ వంటి అడ్వెంచర్స్ చేయవచ్చు. ఇవి గుర్జర్ రాజవంశానికి చెందిన రాజులకు చెందినవి.

### కుద్రేముఖ్, కర్ణాటక..

కుద్రేముఖ్ అనేది ఒక అందమైన పర్వత శ్రేణి. ఇది కర్ణాటక రాష్ట్రంలోని చిక్కమగళూరు జిల్లాలో ఉంది. ఈ మౌంటెన్ రేంజ్ మలబార్ ట్రోగన్, మలబార్ విజిల్ థ్రష్, ఇంపీరియల్ పెజియన్ వంటి అనేక రకాల పక్షులకు నిలయం. ఈ ప్రాంత ఉష్ణమండల జీవవైవిధ్యం చాలా సుసంపన్నంగా ఉండటం వల్ల దీనిని ప్రపంచంలోని 34 బయోలాజికల్ హాట్‌స్పాట్స్‌లో ఒకటిగా ప్రకటించారు.

### మాప్లిన్నోంగ్, మేఘాలయ..

మేఘాలయ రాష్ట్రంలోనిాప్లిన్నోంగ్, ఆసియాలోనే అత్యంత పరిశుభ్రమైన గ్రామంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రజలు ఎకో-ఫ్రెండ్లీ లైఫ్‌స్టైల్ లీడ్ చేస్తున్నారు. పచ్చని పరిసరాలు, జలపాతాలు, పండ్ల తోటలు, తాటి చెట్లతో ఈ గ్రామం మనసును దోచేస్తుంది. ఈ విలేజ్‌లో నోహ్వాట్ లివింగ్ రూట్ బ్రిడ్జ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మాప్లిన్నోంగ్ గ్రామంలో వ్యర్థాలను వెదురుతో తయారుచేసిన డస్ట్‌బిన్లలో సేకరించి, ఎరువుగా ఉపయోగిస్తారు

